

## ‘భగవద్గీతా ఫౌండేషన్’కు చేయూతనివ్వండి

- ‘భగవద్గీతా’ సందేశాన్ని దశదిశలా వ్యాప్తి చేయడమే లక్ష్యంగా **‘భగవద్గీతా ఫౌండేషన్’** పేరుతో లాభాపేక్షలేని ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థను స్థాపించడం జరిగింది. **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి** వారి చేతుల మీదుగా 2008, జనవరి 19న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఈ ఫౌండేషన్ ఆవిర్భావోత్సవ కార్యక్రమము జరిగింది.
- ‘భగవద్గీత’ను మతాలకు అతీతమైన జ్ఞాన గ్రంథంగా, ఉత్తమ జీవన విధాన మార్గదర్శినిగా, ఉన్నత వ్యక్తిత్వ వికాస గ్రంథంగా చూడవలసిన ఆవసరం ఉంది. కాబట్టి దీని ఆవశ్యకతను వివరిస్తూ, బాల్యదశనుండే విద్యార్థులకు ‘భగవద్గీత’ను నేర్పించడం **‘భగవద్గీతా ఫౌండేషన్’** ప్రధాన లక్ష్యంగా ఏర్పరచుకుంది. ఇప్పటికే అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ జనవాహినికి చేరువైన ఈ ఫౌండేషన్ ఇంకా....
- భారతీయ సంస్కృతీ సంప్రదాయ విశేషాలను ఆడియో, వీడియోల రూపంలో రికార్డు చేసి, ప్రచారం చేయడం.
- భగవద్గీత ఆధారంగా వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతుల నిర్వహణ
- అనాథ బాలలకు ఉచిత విద్య
- నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు చేయూత
- ఆయుర్వేద అభివృద్ధి
- యోగశిక్షణా తరగతుల నిర్వహణ
- వికలాంగులకు చేయూత
- ‘గో’ సేవ
- ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ
- వేద శాస్త్రాల పరిరక్షణ, ప్రచారం... లతో పాటు

ఆధ్యాత్మిక, సామాజిక సేవా కేంద్రంగా
**‘భగవద్గీతా యూనివర్శిటీ’**
స్థాపన పరమ లక్ష్యంగా ‘భగవద్గీతా ఫౌండేషన్’ కృషి చేస్తుంది.

పరమాత్మ స్వరూపులారా...!
శ్రీకృష్ణ పరమాత్మ చూపిన ‘గీతా’ మార్గంలోకి మీరూ రండి....
కలిసి సేవ చేద్దాం...!

Donations to **BHAGAVADGITA FOUNDATION** are exempt from Income Tax U/S 80G (5)(VI) of I.T.Act
We have the permission of the Ministry of Home Affairs of Govt. of India to receive Foreign donations (FCRA Regn. No. : 010220252), PAN : AAAAB5882A

*With the Devine Blessings of*
H.H. Sri Sri Sri Tridandi China Srimannarayana Ramanuja Jeeyar Swamy

*Hon.Chairman*
**P.V.R.K.Prasad,** I.A.S.(Retd.), Advisor, T.T.Ds

*Hon.Advisors*

Dadasaheb Phalke Awardee
**Dr.Akkineni Nageswara Rao** (2007-14)

**Mandali Buddha Prasad**
Chairman, A.P. Official Language Commission

**K.S.Sarma,** I.A.S. (Retd.)

**Dr.K.V.Ramanachari,** I.A.S. (Retd.)
Advisor, Dept. of Culture, A.P.

**G.Kishan Rao** I.A.S. (Retd.)
Advisor to Govt. of A.P. Tourism Dept.

Jnanpeeth Awardee
**Dr.C.Narayana Reddy**

**Dr. K.Aravinda Rao,** I.P.S., Retd. D.G.P.

**Padmasri Dr.K.Viswanath**
Vetern Film Director & Actor

**K.Raghavendra Rao**
Vetern Film Director

**Dr. R.V.S.S. Avadhanulu**
Chief Executive, Shri Veda Bharathi

*Overseas Hon.Chairman*
**Dr.Jaganmohan M. Rao,** USA

*Overseas Hon.Advisors*

**Bala Indurti,** Atlanta, USA
**Mahesh Saladi,** New York, USA
**S.B.Naidu,** Kingdom of Bahrain
**Sankar Bandi,** Rochester, USA
**Manohar Reddy,** Dallas, USA
**Vasudeva Reddy,** New Jersy, USA

*Founder President*
**Gangadhara Sastry L.V**
Play back singer, Music Director

| *Vice President* | *Joint Secretary* | *Gen.Secretary* | *Treasurer* |
|---|---|---|---|
| B.K. Sarma | L.Venugopal | S.Chalapathi Raju | L.Archana |

*Executive Members*
Giridharan Vydyanadhan, L.Swarajya Lakshmi, B.S.Sarma, M.Raghu, Ravi Sankar Chavali, J.Rajasekhar, M.Krishna Mohan, K.B.Murthy

CONTACT


INDIA
**Bhagavadgita Foundation**
C/o. Gangadhara Sastry L.V
# 3-1-74/3/A, ‘Ghantasala Swarasoudham’
Ramasankar Nagar, Ramanthapur
Hyderabad - 500 013., India
Ph: +91-40-27036545 (R)
Cell: +91-9848911223 (C)
e-mail : singadhar@gmail.com

USA
**Bhagavadgita Foundation**
C/o. Dr.Jaganmohan M. Rao
300, Silver Creek Run
Lawrenceville
GA 30044-4800
404-317-0851 (Cell)
Ph : 770-564-2333 (Home)
e-mail : jmrao2010@yahoo.com

Website : www.bhagavadgitafoundation.org
E-mail : gitafoundation2008@gmail.com


కృష్ణం వందే జగద్గురుమ్

Regd. No.396/2007

ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థ

# ||భగవద్గీతా ఫౌండేషన్||™

# BHAGAVADGĪTĀ FOUNDATION

*Spiritual & Social Service Organisation*





## శ్రీమద్భగవద్గీత...

భారతదేశం వేదికగా, 5000 సంవత్సరాల క్రితం సర్వదేశాలకు, సర్వ జాతులకు, సర్వ కాలాలకు వర్తించే విధంగా సమస్త మానవాళి శ్రేయస్సును ఆకాంక్షిస్తూ కురుక్షేత్ర సంగ్రామంలో, జగద్గురువైన శ్రీకృష్ణుడు అర్జునునకు చేసిన జ్ఞానబోధ భగవద్గీత. సర్వోపనిషత్తుల సారమైన ఈ భగవద్గీత 18 అధ్యాయాల రూపంలో 700 శ్లోకాలుగా విలసిల్లుతోంది. ఇది ప్రసిద్ధ భారతీయ ఇతిహాసమైన 'మహాభారతము'లోని 'భీష్మపర్వము'లో 25–42 అధ్యాయాల మధ్య గ్రథితమై ఉంది. జీవన సమరంలో సంక్లిష్ట సమయాలలో కూడా మనోధైర్యాన్ని ప్రసాదిస్తూ, ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశిస్తూ, కర్తవ్యాన్ని ఆచరింపచేసే మహాశక్తి భగవద్గీత. కర్తవ్యకర్మలను త్రికరణ శుద్ధిగా, ఫలితమును పరమాత్మకు అర్పించి, ఉద్విగ్నరహితుడై ఆచరించమని చెప్పడమే 'భగవద్గీత' సారాంశము. 'భగవద్గీత'ను సర్వకాల సర్వావస్థలలోను వయో, లింగ, వర్గ విభేదాలు లేకుండా మానవులందరూ పఠించి, ఆచరించి తరించవచ్చు.

**'భగవద్గీత' మతం కాదు – జ్ఞానం !**

**'భగవద్గీత' ఉత్తమ జీవన విధాన మార్గము ! ఉన్నత వ్యక్తిత్వ వికాస గ్రంథము !**

**'భగవద్గీత' మానవులకు ఆశాదీపము ! సాధకులకు కల్పవృక్షము !**

## ఘంటసాల 'భగవద్గీత'...

భారతదేశంలో గతంలో అనేక మంది గాయకులు 'భగవద్గీత'ను పాడి, రికార్డులుగా వెలువరించినప్పటికీ – దక్షిణ భారతీయ గాయకుడైన 'పద్మశ్రీ' ఘంటసాల వేంకటేశ్వరరావు భక్తి, భావ రంజకంగా పాడిన 'భగవద్గీత' ప్రత్యేకతను, విశేష ప్రాచుర్యాన్నీ పొందింది. 'భగవద్గీత'లోని 700 శ్లోకాలలో ఎంపిక చేసిన 106 శ్లోకాలను ప్రముఖ రికార్డింగ్ కంపెనీ హెచ్.ఎమ్.వి. సంస్థ ఘంటసాల చేత స్వరబద్ధం చేయించి, తాత్పర్య సహితంగా గానం చేయించి, రికార్డు చేసింది. 1974 ఏప్రిల్ 21న విజయవాడలో దివంగత మహానటుడు 'పద్మశ్రీ' ఎన్.టి.రామారావు చేతుల మీదుగా ఈ 'భగవద్గీత' జంట రికార్డులుగా విడుదలై శాశ్వతమైన కీర్తిని ఆర్జించుకుంది.

## గంగాధర శాస్త్రి 'భగవద్గీత'...

- 'భగవద్గీత'కు భారతదేశంలో, గాన పద్ధతిలో ప్రచారం కల్పించినవాడు తెలుగువాడు (ఘంటసాల) కాబట్టి, భగవద్గీతను సంపూర్ణంగా గానం చేసేవాడు కూడా తెలుగువాడే కావాలన్న లక్ష్యంతో– ఘంటసాల భగవద్గీత స్ఫూర్తితో ప్రసిద్ధ సినీ నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు గంగాధర శాస్త్రి – భగవద్గీతలోని 700 శ్లోకాలనూ తాత్పర్య సహితంగా గానం చేయడానికి సంకల్పించారు.
- ఈ సంపూర్ణ భగవద్గీతా గాన యజ్ఞం 2006 జూన్ 25న, శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి కరకమలాల మీదుగా హైదరాబాదులోని అన్నా ఆడియో లాబ్‌లో ప్రారంభమై, 6 సంవత్సరాల కృషి అనంతరం, 2012లో పూర్తి అయింది.
- శ్రీ ఘంటసాల గౌరవార్థం, ఆయన పాడిన 106 శ్లోకాలను యథాతథంగా గానం చేస్తూ, మిగిలిన శ్లోకాలను గంగాధర శాస్త్రి స్వీయ సంగీతంలో తాత్పర్య సహితంగా గానం చేసి 700 శ్లోకాల 'భగవద్గీత'ను సంపూర్ణంగా రికార్డు చేసారు.
- దాదాపు 100 మంది పండితులు, వాద్య కళాకారులు, సాంకేతిక నిపుణులు, భగవద్బంధువులు ఈ ప్రాజెక్టుకు సహకారం అందించారు.
- మహామహోపాధ్యాయ, 'పద్మశ్రీ' ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు, 'సంస్కృతమిత్ర' డా॥ ఆర్.వి.ఎస్.ఎస్.అవధానులు మరియు ఆచార్య శ్రీ కోరాడ సుబ్రహ్మణ్యం గార్ల పర్యవేక్షణలో ప్రామాణిక స్థాయిలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.
- ఘంటసాల గారి 'భగవద్గీత'కు పనిచేసిన 'సితార్' వాద్యకళాకారుడు శ్రీ జనార్దన్, సౌండ్ ఇంజనీర్ 'హెచ్.ఎమ్.వి' రఘు, సంగీత దర్శకులు శ్రీ సంగీతరావు గార్లు ఈ ప్రాజెక్టుకు కూడా గౌరవహోదాల్లో పనిచేయడం విశేషం.
- ప్రపంచంలోని అత్యాధునిక సాంకేతిక విలువలతో డిజిటల్ స్టీరియో రికార్డింగ్‌లోను, 'డాల్బీ డిజిటల్ 5.1' ఛానల్‌లోను మిక్సింగ్ చేయడం ఈ 'భగవద్గీత' ప్రత్యేకత.
- కర్నాటక శాస్త్రీయ, హిందుస్థానీ, లలిత, జానపద, పాశ్చాత్య సంగీతాల మేళవింపుగా సాగే ఈ 'భగవద్గీత' శ్రోతల్ని ఆధ్యాత్మిక సంగీత ధ్యానంలోకి తీసుకువెళ్ళేట్టుగా సాగుతుంది.
- శ్రీ కృష్ణార్జున సంవాదాన్ని కళ్ళకు కట్టినట్టుగా వినిపించేందుకు అనుగుణమైన సంగీతం, సౌండ్‌ఎఫెక్ట్స్ ఈ 'భగవద్గీత'లో ప్రత్యేక ఆకర్షణ. అలాగే 'భగవద్గీత'లో కనిపించే శ్రీకృష్ణుడు, అర్జునుడు, సంజయుడు, ధృతరాష్ట్రుడు పాత్రలకు తగినట్టుగా శ్లోకాలను, తాత్పర్యాలను భావప్రధానంగా పాడుతూ పఠించడం మరో విశేషం.
- 'భగవద్గీతా' గానానికి ప్రారంభంలో ఉపోద్ఘాతము, 18 అధ్యాయాలకు ముందు ఆయా అధ్యాయాలలోని ప్రధానాంశాల ప్రస్తావన, అధ్యాయం ప్రారంభంలో థీమ్ మ్యూజిక్, ప్రతి అధ్యాయం చివరన 'కృష్ణ భజన' ఈ 'భగవద్గీత'లోని ప్రత్యేకతలు.
- **ఒక గాయకుడు స్వీయ సంగీతంలో ఒక ప్రామాణిక గ్రంథాన్ని తాత్పర్య సహితంగా, సంపూర్ణంగా గానం చేసి, అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేయడం భారతదేశ సంగీత చరిత్రలో ఇదే ప్రథమం.**
- 'భగవద్గీత'ను తెలుగు భాషతో పాటు హింది, ఇంగ్లీషు, జర్మన్, రష్యన్, ఫ్రెంచ్, జపనీస్ మొదలైన అంతర్జాతీయ భాషలలో కూడా అనువదించి, ఆడియో సీడీలుగా విడుదల చేయడానికి, విస్తృత ప్రచారం చేయడానికి సంకల్పించాము.

